# కూలింగ్‌గ్లాస్

## భొమ్మదేవర నాగకుమారి

'సపోజ్ 'ఎక్స్' అనే నువ్వు కళ్ళద్దాలు పెట్టుకున్నావ్? అలాగే సపోజ్ 'వై' అనే బావగారు కూడా కళ్ళద్దాలు పెట్టుకున్నారనుకో. అపుడు 'జెడ్' అనే చిన్న పాపాయి పుడ్తే — ఆ పాపాయికి కళ్ళద్దాలు ఎపుడొస్తాయ్ ?'

జారీజారని కళ్ళద్దాల్ని ఎడమచేతి మాపుడు వేలితో సున్నితంగా పైకి జరుపుకోవటం—

అద్దాలపై నుంచి అమాయకంగా చూట్టం—

అద్దాల ప్రక్కనుంచి దొంగచూపులు చూట్టం—

అద్దాల్ని తీసి అపుడపుడు కర్చీఫ్‌తో సుతారంగా వైప్ చేయటం—

గుడికెళ్ళినపుడు — అద్దాల్ని పైకనుకుని... కనుబొమ్మల మధ్యగా కుంకుం అలవోకగా పెట్టుకోవటం—

మాట్లాడ్తూ — మాట్లాడ్తూ అద్దాల్ని తీసి చేత్తో పట్టుకుని — ఆగి ఇంటలెక్చువల్‌లా కామెంట్ చేయటం—

అప్పటిదాకా చేస్తున్న పని అయిపోవటంతో — అద్దాల్ని తలపైకి — సరిగ్గా నడినెత్తి మీదికి జరిపేసుకుని — తలని వెనక్కి వంచి రిలాక్సవ్వటం—

ఓహ్!

కళ్ళద్దాలకి సంబంధించిన ప్రతి కదలికా పద్మ కళ్ళకి అపురూపంగా తోస్తుంది.

కళ్ళద్దాల్లేని ఆమె కళ్ళకీ — అసలు కళ్ళద్దాలకీ ఏదో అవినాభావ సంబంధముండే వుంటుందని ఆమె కను మానం!

పద్మకి ఊహ తెల్సినప్పట్నుంచే కళ్ళద్దాలంటే సరదా మొదలయ్యింది.

ఎపుడో స్కూల్లో ఉండగా చిరంజీవి కోసమని 'శుభలేఖ' సినిమా కెడితే — ఆ సినిమాలో డెలికేట్ సుమలత — అద్దాల్తో యాక్ట్‌చేసి ఆమెకున్న ఇష్టాన్ని రెట్టింపు చేసేసింది.

అప్పట్నుంచీ వాళ్ళ నాన్నగారి కళ్ళద్దాలు దొంగతనంగా పెట్టుకోవటమ్మొదలెట్టింది.

టేబిల్ మీదో—

ఆరామ్ ఛెయిర్ హ్యాండ్ రెస్ట్ మీదో—

టీపాయ్ మీదో—

రెఫ్రిజిరేటర్ మీదో—

కిటికీలోనో—

ఎయిర్‌కూలర్ మీదో—

ఎక్కడ కళ్ళద్దాలు కనబడ్డా వూరుకునేది కాదు. గభాల్న ఆ అద్దాల్ని పెట్టేసుకుని — వెళ్ళిపోయి అద్దంలో మాసుకుని — ఆనందంగా అటూ ఇటూ తిరిగేది.

అంతగా కాకపోతే—

కళ్ళద్దాల్ని క్లీన్ చేసిస్తానివ్వమని బుద్ధిగా అడిగి తీసుకుని — క్లీన్ చేసి — కాసేపు తను పెట్టుకుని ఇచ్చేసేది.

కానయితే ఓసారి శ్రావణ శుక్రవారం పేరంటానికి వెళ్ళొచ్చి — ఆ పట్టు పరికిణీ — వోణీతో అద్దాలు పెట్టుకుంటే ఎలా వుంటుందో — కాసేపు చూసుకుని — అద్దాల్ని మామూలుగా టీపీ మీద పెట్టేసింది.

జరిగిన మిస్టేకేమిటో — తర్వాత నాన్నగారు కేకలేస్తే ఆమెకి తెల్సి వచ్చింది — అద్దాల కంటిన కుంకుమని తుడవలేదని.

కానీ అప్పటికే అంతా అయిపోయింది.

వాళ్ళ నాన్నగారు కళ్ళద్దాలు ముట్టుకోవడానికి వీల్లేదని శాసించారు.

బోల్డంత పౌరుషమొచ్చేసి — కళ్ళద్దాలు ముట్టుకోవటం మానేసింది కానీ — రోజు రోజుకీ ఆమెకి కళ్ళద్దాల మీదున్న మోజు పెరిగిపోసాగింది. ముఖ్యంగా—

మొన్ని మధ్యన వాళ్ళ పెద్దనాన్నగారమ్మాయి సైట్ అన్చెప్పి, కళ్ళద్దాలు వేయించుకుని వెళ్ళిందగ్గర్నుంచి మరీను!

పద్మకి అపుడన్పించింది.

—సైట్ వుంటే అద్దాలు వేయించుకోవచ్చని!

ఎపుడూ సైట్ కొట్టే ప్రభాకర్ దగ్గరకెళ్ళి సంగతి చెప్పింది.

'షిట్! ఆడపిల్లలు — అందులోనూ నీలాటి ఆడపిల్లలు అద్దాలు పెట్టుకుంటే బావుండరు' — వెంటనే చెప్పాడతను — అదేదో యూనివర్సల్ ట్రూత్ అన్నట్టుగా!

ఆమెకి ఛర్రున కోపమొచ్చింది.

'ఏం? ఎందుకూ?

ఆడపిల్లలు కళ్ళద్దాలు పెట్టుకుంటే బావుండరా?

ఎందుకు బావుండరు?

నేనయితే బ్రహ్మాండంగా వుంటా—

నే బావుంటానని నీకు కుళ్ళు'— రెచ్చిపోయి, నోటికి వచ్చినట్టల్లా తిట్టింది.

అతనిది థిక్ స్కిన్ —ఎక్స్ట్రా థిక్ స్కిన్—

కూల్‌గా నవ్వాడు.

ఆమె లేచి వచ్చేయబోయింది.

అతను చెయ్యి పట్టుకుని ఆపి చెప్పాడు —'ఎలాగోలా కళ్ళొత్రబడేలా చేసుకుని — ఆ వంకతో ఐ స్పెషలిస్ట్ దగ్గరికి వెళ్ళి — ఎలాగోలా బతిమాలి అద్దాలు ప్రిస్క్రయిబ్ చేయించుకో' —అని.

అయినా ఆమె కోపం తగ్గలేదు.

'ఈ బోడి సలహా ముందే ఇవ్వచ్చు కదా'— అంది.

'నీకు కోపం ముక్కుమీదుంటే అద్దాలెక్కడ పెట్టుకుంటావోయ్ ?' అడిగాడతను.

ఆమె మాట్లాడకుండా వచ్చేసింది.

ప్రభాకరిచ్చిన అయిడియా ఆమెకి బాగా నచ్చింది.

ఇంటికెళ్ళాక ఎంత ప్రయత్నం చేయాలో అంతా చేసింది — కళ్ళొత్రబట్టానికి.

రాత్రంతా నిద్రపోలేదు.

మాణింగ్ షో, మ్యాటినీ వెంట వెంటనే చూసింది

టీవీ స్క్రీన్‌లో కళ్ళు పెట్టి చూసింది.

పుస్తకాల్ని కళ్ళకానించుకుని చదివింది.

రెండ్రోజుల్లో కళ్ళొత్రబడ్డాయ్. సంతోషపడిపోయింది.

వాళ్ళమ్మ దగ్గరకెళ్ళి సంగతి చాలా దీనంగా సాధ్యమయినంత, వీలయినంత జాలిగా చెప్పింది.

ఆవిడ గయ్యిమంది.

'ఛాల్లే వూర్కో—

నీకేమన్నా మతిపోయిందా?

ఈ మాత్రం భాగ్యానికి డాక్టర్ దగ్గరికెడతావా?

ఇంకా నయమే!

వేడి చేసిందేమో మజ్జిగ పోసుకున్న పాపాన పోవు. ఆ తలకి నూనె రాయవు!

వుండప్పులు — కంట్లో కాస్త వుల్లిపాయరసం పోస్తాను...' ఆవిడ వుల్లిపాయల బుట్టందుకుంది.

'ఇంకా నయం — కుంకుడుకాయ రసం పోస్తానన్లేదు అనుకుంటూ పద్మ అక్కడ్నుంచి ఒకటే పరుగందుకుంది.

* * *

వెళ్ళి తన క్లోజ్ ఫ్రెండ్ జానకిని బతిమిలాడింది — ఆ రోజు డాక్టర్ దగ్గరికెడదాం రమ్మని!

'హమ్మో! ఇంటికెళ్ళిపోవాలి!' అందామె.

'ఏం వెళ్ళి పిల్లలకి పాలివ్వాలా?' వెక్కిరించింది.

'ఛీ పాడూ —' నవ్వి— సిగ్గుపడింది కానీ రాలేదు.

చివరి ఆల్టర్నేట్ ప్రభాకరే కన్పించాడు.

'నీ వరస మరీ బాగుంది. వెనకటికి నీలాటోడు కారుతోంది తుడుమక[illegible] అంటే చెప్పే బదులు వెయ్యచ్చుగా అన్నాట్ట! అయినా ఇద్దరం కల్సి వెళ్ళటానికి ఎంచక్కటి స్పాట్ చెప్పావ్ తల్లీ?' వెక్కిరించాడతను




'ఇదిగో మర్యాదగా అడుగుతున్నా— వస్తావా? రావా?' ఉక్రోషం—

'రాకపోతే ఏం చేస్తావ్?' ప్రశ్నించాడు.

'ఏం చేయనా? నే ఒక్కదాన్నే వెడతాను' చెప్పింది.

'వెడతావ్! వెడతావ్!' అంటూ లేచాడు.

దార్లో ఇద్దరూ మాట్లాడలేదు.

అతనే మొదలుపెట్టాడు — 'అగ్రిమెంటులో చెరి కోరిక నీకొకటి ఓ కోరిక నెరవేర్చాలి'—

'చెప్పండి—' గోడకు ఆనుకుంటూ అడిగింది.

'నా గర్ల్ ఫ్రెండ్‌ని ఫస్ట్‌టైమ్ డ్రాప్ చెయ్యడానికి తీసుకెళ్తే — 'నైటాంటిక్' దగ్గరికే తీసుకెళదామనుకున్నా — ఇన్వెస్ట్‌మెంట్ కోసం...' ఒప్పుకొన్నాడు.

ఆటోమాటిగ్గా నిర్ణయించాను — 'అన్నీ 'ఎ' సర్టిఫికెట్ మాటలే!'—

సన్నాటమే.

కన్నాట్‌ప్లేస్‌లో ఆ పెయింటింగ్ సెంటర్‌కొచ్చి వెళ్ళాడు.

సాయంత్రం పెద్ద ఆ పెయింటింగ్ జరిగిపోయింది.

ఆ ప్రాస్పెక్టస్ — పెయింట్ పెయ్యారం — సింపుల్ రాయటి ప్రాజెక్ట్ అని ఇంతవరకూ ఏది ఇష్టం పడ్డాకే ఇంతలా ఎంతో హాయిగా అన్పించింది.

ఇద్దరూ రెస్టారెంట్లో రిలాక్స్ ఫ్రీగా కూర్చోగానే ఇష్టంగా చూస్తున్నారు — ఎక్స్‌పెక్టింగ్‌గా.

అందరు నిరాశపరిచినట్లు ప్రకాష్ కోసం తెచ్చిన రికార్డ్ తీసుకొచ్చాను.

ఇద్దరు అడిగింది — 'అరెస్ట్! అతను ఏదో సరదాగా మాట్లాడుతున్నారు'

'ఏం ఫ్రెండ్‌షిప్' — ప్రకాష్ ఆ విషయానికి అంతగా ఇంపార్టెన్స్ ఇవ్వకుండా చెప్పాడు.

'ఇదిగో నీకు సైజ్ సరిగ్గా ఉంది — పాయింట్ చూడు — సైజ్' రికార్డ్ చూపించాడు.

ఇద్దరు లేచేదాకా కూర్చున్నది.

ఫ్రేమ్ సెలక్షన్‌కి వెళ్ళారిద్దరూ.

'అమ్మాయిగారికి చెందినది మెగాను...

ఈ సందర్భంలో మేడంగారికి ఏ షేప్ ఫ్రేమ్ బాగుంటుందన్నా?' ఆ ఫ్రేమ్ మీరు సూచించాలనుకుంటారా!

ఆమె కళ్ళు విశాలంగా చేసి చూసింది.

ఫ్రేమ్ వైపోసారి చూసింది.

మళ్ళీ వైపే చూసింది.

ప్రకాష్ నవ్వాడు. ఇద్దరూ చెప్పారు.

'అందులో అర్థమేమి?'

ఆమె సిగ్గుపడింది. వెంటనే ఫ్రేమ్ తీసేసింది.

ఆదిరింకో ఫ్రేమ్ చూపించి — ఎడమ పెట్టి పెట్టి — పరీక్షగా చూసి అన్నాడు. 'అప్పుడప్పుడు గాంధీగారి కళ్ళలా ఉన్నావేమ్'—

ఆమె ముఖం ఎర్రబడింది.

ఆ ఫ్రేమ్ తీసేసింది.

అందుకోలేదు.

ఇంకో ఫ్రేమ్ అందించాడు.

'ఇది పర్ఫెక్ట్ — ఫ్యూచర్ని చూపిస్తోంది — ఇంకో ఇరవైయేళ్ళయినాగానీ మనిద్దరం ఇలాగే ఉంటామో కరెక్ట్‌గా తెలుస్తోంది...'

అతను అలాగే చెప్తుంటే—

మొత్తం ఫ్యూచర్‌నంతా ఎంజాయ్ చేయసాగాను.

* * *

ఇద్దరూ ఇంటికొచ్చారు. వాళ్ళమ్మ చేసిన గొడవ అంతా ఇంతా కాదు.

'ఇలా అమ్మాయిని వెంటేసుకుని తిరగటం రాదు. ఏం అర్థమైందా?' అంది.

వాళ్ళ నాన్న మా ఇంటి ఆవరణలో రొటీన్ వర్షాకాలం లాగా — సాయంత్రమంతా అలా ఉన్నా చెప్పలేకపోయాను

ఇదంతా ఏమీ పట్టించుకోలేదు.

'అసలు కల్పనాలాంటి పిల్లనెవరైనా చేసుకుంటారా?' అడిగిందామె?

'ఏం? మళ్ళీ మమ్మల్ని చేసుకోరేదా?' వాళ్ళ నాన్న అడిగాడు వెంటనే.

అసలు కోపమంతా అలాగ పైనికి వచ్చింది.

ఆమె మెల్లగా అక్కడ్నుంచి జారుకుంది.

తమ్ముడు ఎదురొచ్చాడు.

'అక్కా' వాడే పిలిచాడు.

'వూ!'

'సపోజ్ 'ఎక్స్' అనే నువ్వు కళ్ళద్దాలు పెట్టుకున్నావ్? అలాగే సపోజ్ 'వై' అనే బావగారు కూడా కళ్ళద్దాలు పెట్టుకున్నారనుకో. అపుడు 'జెడ్' అనే చిన్న పాపాయి పుడ్తే — ఆ పాపాయికి ఎప్రాక్సిమేట్‌గా కళ్ళద్దాలు ఎపుడొస్తాయ్?'

ఆమె కర్థమవ్వటానికి ఆలస్యమయ్యింది.

దిండు తీసుకుని వాడి వెంటపడింది.

'యూ డర్టీ రాస్కెల్—'

ఆమెకి వుడుకుమోత్తనం వచ్చింది — టైమూ — డిస్టెన్సూ — టైమూ — వర్కూ వందసార్లు చెప్పినా లెక్కల్లో సున్నాలే!

పరిగెత్తి — పరిగెత్తి అలిసిపోయాక ఆమెకి నవ్వొచ్చింది. ఈ డౌట్‌ని రేప్పొద్దున్న ప్రభాకర్ని అడగాలి అనుకుంటూ పడుకుంది.

ఆ రాత్రి చిత్రమైన కల!

కలలో మనుషులంతా అద్దాలు పెట్టుకున్నారు.

రోడ్డు మీద మనుషులూ — బస్ కండక్టరూ — డ్రయివరూ — ప్యాసెంజర్సూ — కాలేజీ గాల్స్ — లెక్చరర్స్ — అంతా — అంతా—

ఆమె అందర్నీ ఆశ్చర్యంగా చూస్తోంది.

ఆ రోజు జువాలజీ ప్రాక్టికల్స్ — ఫ్రాగ్ డిసెక్షన్! చేయటానికి ఆమె ట్రేలోకి చూసింది.

చిత్రంగా కప్ప కూడా కళ్ళద్దాలు పెట్టుకుమంది.

* * *

ఉదయాన్నే కాలేజికెద్తుంటే — వాళ్ళమ్మ చెప్పింది.

'ఎవరయినా కళ్ళద్దాలెందుకు పెట్టుకున్నావ్ — సైటా? అనడిగితే — కాదు తలనెప్పి అన్చెప్పు'—

ఆమె మాట్లాడలేదు.

వాళ్ళ నాన్నగారు అందుకున్నారు.

'ఏం? ఎందుకు? సైటనే చెప్తుంది. అయినా పిల్లలకి నిజాయితీగా బ్రతకటం నేర్పించాలి!'

పద్మ బయటికొచ్చేసింది.

కలలోలా అంతా అద్దాలు పెట్టుకున్నారేమో అని క్షణంసేపు కుతూహలంగా చూసి డిజప్పాయింటయ్యింది.

ఫ్రెండ్సంతా వింతగా చూశారు.

విశాలాక్షికి కళ్ళద్దాలేవిటీ—

మీనాక్షికి చెష్మాలేవిటీ—

సునయనకి సులోచనాలేవిటీ—

అబ్బెబ్బే! నీకీ కళ్ళద్దాలేమీ బావుండలేదు. తీసుకెళ్ళి హుస్సేన్‌సాగర్‌లో పడేస్తాం ఇచ్చేయమన్నారు.

అందమైన నీ కళ్ళే నీ ముఖానికి ఎస్సెట్—

ప్చ్! ప్చ్! కళ్ళతో మాట్లాడేదానివి —ఇక నుంచి మూగమ్మాయివి అయిపోతావ్ కాబోలు అన్నారు.

ఆ రోజంతా ఆమెకి ఒకటే ప్రాబ్లమ్ పరిపోయింది.

బస్ ఎక్కుతున్నా — దిగుతున్నా — కళ్ళద్దాలు క్రిందపడితాయేమోనని భయం వేసింది.

పరిగెత్తాలన్నా అదే భయం!

ఆమెకి తను ఒక్కసారిగా పెద్దాన్నయిపోయానేమో అని భయం వేసింది. హేండీక్యాప్ అయ్యాననిపించింది.

డెస్క్ మీదికి వొంగి రాయబోయినా—

డిసెక్షన్ చేయబోయినా—

లాన్‌లో క్రింద కూర్చోబోయినా—

ఎక్కడ కళ్ళద్దాలు జారిపోతాయో అన్న భయమే!

కళ్ళని కాదు — తన స్వేచ్ఛని ఆ అద్దాలు బంధించి పారేసాయ్ అన్న ఫీలింగ్—

ఇంకా నయం! చెవుల్లేకపోతే ఈ అద్దాలు పెట్టుకోవటానికి ఇంకా ఎంత కష్టమయ్యేదీ అనుకుని కొద్దిగా వూరట చెందింది.

సాయంకాలం ఇంటికెళ్ళి అద్దంలో ముఖం చూసుకున్న పద్మ అలాగే నిలబడిపోయింది.

నిజమే — కళ్యాణి అన్నట్టుగా — ట్రిమ్ చేయాల్సిన అవసరం లేని అందమైన తన కనుబొమ్మల్ని ఫ్రేమ్ కవర్ చేసేస్తోంది.

కనుబొమ్మల మధ్యన పెట్టుకున్న బొట్టు కన్పించట్లేదు.

దిగులుపడింది.

అద్దాలు తీసేసిన ఆమె మరీ బిత్తరపోయింది.

ముఖం బోసిగా వుంది.

చిన్న అద్దాల్ని వెల్తుర్లోకి తెచ్చి, ముఖానికి దగ్గరగా జరిపి చూసుకున్న ఆమెకి ఇంకో సంగతి అర్థమైంది.



## గారంటీ

రామలింగం షాపు అతనితో

''వురేసుకోడానికో మంచి తాడు కావాలి''

''ఇదిగోండి''

''గటిదే కదా?''

''గారంటీగా సార్. ఇప్పటికి మా దగ్గర తీసుకెళ్లిన వాళ్లెవరూ తిరిగి రాలేదు'' తన ధోరణిలో తను చెప్పుకుపోయాడు.

—దుర్గాశేఖర్ (తగరపువలస)

ముక్కుకి రెండువైపులా ఫ్రేమ్ ఒత్తుకుపోయిన మచ్చలు — నల్లగా మారి ఇలాగే వుండిపోతాయేమో!

కళ్ళు కొద్దిగా లోపలికి జరిగినట్లనిపించాయ్.

కళ తగ్గింది.

ప్చ్! ఎందుకొచ్చిన కళ్ళద్దాలు?

కళ్ళద్దాలున్నంత సేపు తెలీలేదు కానీ — ఇపుడు క్రొత్తగా క్రొత్తగా తెలుస్తోంది — క్రొత్త రకమైన బాధ

చెవుల వెనక ఫ్రేమ్ చివర్లు అప్పటిదాకా వున్నచోట మంటపెడుతోంది ఇరిటేటింగ్‌గా—

కళ్ళద్దాల్ని కనబడకుండా ఎక్కడయినా పారేయాలని ఆమెకి మొదటిసారిగా — బలంగా అన్పించింది.

* * *

'అంతే! నేనీ కళ్ళద్దాలు పెట్టుకోనంటే పెట్టుకోను'



## వయసు

సుమారు 15 ఏళ్ళ తర్వాత తిరిగి సినిమాల్లోకి వచ్చింది ముంతాజ్.

ఆమె 'మళ్ళీ' నటించిన 'ఆంధియా' సినిమా ఫ్లాప్ గురించి చెప్తూ— ''అయితే ఏంటట? ఫ్లాప్ అయింది. నా చిత్రాలు ఫ్లాప్ కావడం మామూలే. ఒకప్పటి కొత్త తారలానే నేనిప్పుడున్నాను. క్రమంగా బిజీ అవుతాను'' అంటోంది ముంతాజ్ ఎంతో ధీమాగా.

బానే వుంది అయితే నలభైఏళ్ళు పైబడిన ఈ (శృంగార) తారను తమ చిత్రంలో తీసుకోడానికి ఏ నిర్మాతకి అంత గుండె ధైర్యముందో చూడాలి!

—బి.వి.జగన్మోహన్రావ్





## ఎవరు?

డంబాలుపోతూ చెప్తోంది వాణి.

"నన్ను హరి, గిరి ఇద్దరూ పిచ్చిగా ప్రేమించారే. పెళ్లి చేసుకోమని ప్రాణాలు తోడేస్తున్నారు. వాళ్లిద్దర్లో ఎవరు అదృష్టవంతుడంటావ్?"

"నువ్వెవర్ని పెళ్లాడబోతున్నావ్?"

"గిరినే.."

"అయితే ఖచ్చితంగా హరే అదృష్ట వంతుడు"

—యన్.యన్.మూర్తి (నెల్లూరు)

మొండిగా చెప్పింది పద్మ.

'అలా అంటే ఎలా?' ప్రభాకర్ అడిగాడు.

'వూరికే జారిపోతున్నాయ్!' కంప్లయింట్ చేసింది.

'రోప్ కొందాం వుండూ—' అనునయించబోయాడు.

'నథింగ్ డూయింగ్ — నేను కళ్ళద్దాలు పెట్టుకోను

'సరే'

'ఏం కాదా?' అడిగిందామె.

'ఏమీ ఎందుక్కాదు? ఇంకాస్త లావుగా వుండే అద్దాలు వస్తాయ్—'

'అవీ పెట్టుకోపోతే—' మరీ మొండిగా అడిగింది.

'ఇక అద్దాల గొడవ వదిలిపోతుంది'—

'నిజంగానా?' ఆనందంగా అడిగింది.

'ఆ! కర్ర పట్టుకుని టిక్కూ టిక్కూమంటూ నడవటమే' చెప్పేసాడతను.

ఆమె ముఖం చిన్నబోయింది.

'లేకపోతే ఏవిటి? చిన్నచిన్న పిల్లలు కళ్ళద్దాలు పెట్టుకుంటున్నారు — నువ్వేమో సుకుమారాలు పోతున్నావ్' మందలించాడు.

ఆమె మాట్లాడలేదు.

'ఇదుగోనోయ్! రాత్రి పొయిట్రీ రాసేను' కాగితం అందించేడు.

తీసిందామె—

'కంటి ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు—

1.ఉదయాన్నే లేవగానే పరిశుభ్రమైన చల్లటి నీటితో కళ్ళని శుభ్రపరచుకోవాలి.

2.కంట్లో ఏదయినా పడితే నలపకూడదు.

3.పుస్తకానికీ — కంటికీ మధ్య కనీసం అడుగు దూరం వుండాలి.

4.క్రీ నీడలో చదవటం — రాయటం లాటివి చేయకూడదు.

5.కంటికి ఎక్కువ శ్రమ కలిగించే పనులు చేసేపుడు కంటికి విశ్రాంతి ఇస్తూ చేయాలి.

6.ఒంటికే కాదు — కంటిక్కూడా ఎక్సర్‌సయిజులు అవసరం—'

అప్పటిదాకా చదివిన ఆమె ఆ కాగితాన్ని గబగబ చింపేసింది.

అతను నవ్వాడు.

ఆమె వెళ్ళిపోబోయింది.

కానీ వాన మొదలయ్యింది—

'అరరే! కళ్ళద్దాలక్కూడా — కారు అద్దాలకున్నట్టు చిన్న వైపర్స్ వుంటే ఎంత బావుండేది?' ఆమె అద్దాల్ని తీసి తన కర్చీఫ్‌తో తుడిచాడు.

ఈ సైట్ తనకే ఎందుకు రావాలి?

ఆమె కళ్ళల్లో విషాదం నిండింది.

బస్టాప్ షెల్టర్లో అడిగింది—

'పోనీ అంతగా అయితే లెన్స్ వుంటాయటగా... అవి పెట్టుకోనా?'

'ఇంకా నయం!

వాటి మూలంగా 'కార్నియల్ అల్సర్' వస్తుందని సైన్స్ రిపోర్టర్‌లో ఇచ్చారు. చదవలేదా?' అడిగాడతను.

ఆమె బెదిరిపోయింది.

'సర్వేంద్రియాణాం నయనం ప్రధానం అన్నారు పెద్దలు.

కళ్ళుండేది చూసుకో—

అయినా పద్మా — లెన్స్ అంటే మాటలనుకున్నావా?

కంట్లో జాగ్రత్తగా ఎరేంజ్ చేసుకోవటం — తీయటం — ఎంత శ్రమో తెల్సా?

అయినా ఫారిన్ బాడీ కంట్లో ఎపుడూ వుంటే అవిజీగా వుండదూ?' అడిగాడు.

ఆమె కళ్ళల్లో నీళ్ళు తిరిగాయ్.

అతనామె వైపు చూడలేదు.

'నేను లెన్స్‌ని తప్పు పట్టటంలేదు.

బికాజ్ సైన్స్ ఎపుడూ ఫూల్ ప్రూఫ్ కాదు.

నీ సంగతే నాకర్థం కావట్లేదు—

అద్దాలో — అద్దాలో అన్నావ్!

తీరా వస్తే వద్దంటావేం?—

ఆమె పైకే ఏడ్చేసింది.

'ఏమో నాకు తెలీదు. నాకు కళ్ళద్దాలు వద్దంతే'— చిన్నపిల్లలా చెప్పింది.

'పద్మా —అయితే సరే' — తన చేతుల్లో వున్న అద్దాల్ని రోడ్డు మీదికి విసిరేశాడు — ఏదో నంబర్ బస్సు వెళ్ళింది.

ఆమె ఆశ్చర్యంగా చూస్తుంటే — నవ్వాడతను.

'పిచ్చి పద్మా—

నువ్వు కావాలనుకున్నది అద్దాలు కాదు.

నీ సరదా — కూలింగ్ గ్లాసెస్ మీదుంది.

అందుకే—' అతను ప్యాంట్ జేబులోంచి స్నఫ్‌కలరున్న రౌండ్ షేప్‌లోని కూలింగ్ గ్లాసెస్ తీశాడు.

'మరి నా సైట్' గొణిగింది.

'ఆ టెస్టింగ్ సెంటరతను — నా ఫ్రెండ్— వూహల్లో వున్న నీ కళ్ళద్దాల సరదా — నిజమైతే ఎలా వుంటుందో చూపిద్దామని — ప్లానేసి '

తల పైకెత్తి అతను నవ్వుతుంటే రిలీఫ్‌గా ఆమే నవ్వింది.

అలా తీరింది పద్మ సరదా!

*





## మేకప్

హాలీవుడ్ సినిమాలను, వాటి లోని పాత్రలను, గెటప్‌లనూ కాపీ కొట్టడం మనవాళ్ళకి మామూలే.

జేమ్స్‌బాండ్, సూపర్‌మాన్, రాంబోల తర్వాత ఇటీవల హాలీవుడ్‌లో బాగా పాపులర్ అయిన సినిమా — పాత్ర 'బాట్‌మాన్'!

ఇప్పుడీ 'బాట్‌మాన్' గెటప్‌ను ఓ హిందీ సినిమాలో చూడబోతున్నాం.

'బజ్‌రంగ్' అనే ఈ సినిమాలో విలన్ అమ్రిష్‌పురి 'బాట్‌మాన్' మేకప్‌లో దర్శనమిస్తున్నాడు.

—బి.వి.జగన్మోహన్‌రావ్